ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయం

- జగన్ మళ్లీ సీఎం కావాలని జనం కోరుకుంటున్నారు
- 9 నెలలకే కూటమి ప్రభుత్వ కుట్రలు బహిర్గతం
- వైఎస్సార్‌సీపీ ఆర్భావ దినోత్సవంలో రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి


రాయదుర్గం: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న మెట్టు

రాయదుర్గం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కష్టాల నుంచి పుట్టుకొచ్చిందని రాయదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి అన్నారు. బుధవారం వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని తన నివాసం వద్ద జెండాను ఆవిష్కరించి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలకు ఎదురొడ్డి నిలిచి ప్రజల పక్షాన వైఎస్ జగన్ నిలబడ్డారని కొనియాడారు. దివంగత నేత వైఎస్సార్ ఆలోచన, స్ఫూర్తితోనే పార్టీని నెలకొల్పి దేశమే ఏపీ వైపు చూసేలా ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పాలన సాగించారని గుర్తుచేశారు. డీబీటీ ద్వారా నేరుగా 2.84 లక్షల కోట్లు పేదల ఖాతాలకు చేర్చిన గొప్ప నాయకుడు జగన్ అని ప్రశంసించారు. ముఖ్యమంత్రిగా జగన్ లేకపోవడంతోనే అమ్మఒడి, ఆసరా, చేయూత, రైతు భరోసా, చేదోడు, తోడు, నేతన్న నేస్తం, విద్యాదీవెన, వసతిదీవెన, విదేశీవిద్య, ఫీజురీయింబర్స్‌మెంట్ ఇలా అనేక సంక్షేమ పథకాలు కనుమరుగైపోయాయన్నారు. సూపర్ సిక్స్ హామీలతో గద్దెనెక్కిన కూటమి సర్కార్ తొమ్మిది నెలలకే కుట్రలు చేస్తోందన్నారు. హామీలన్నీ అటకెక్కించారని మండిపడ్డారు. తన మోసాలు ఎలా ఉంటాయో ప్రజలకు మరోసారి సీఎం చంద్రబాబు అర్థమయ్యేలా చేశారన్నారు. రాష్ట్రానికి సీఎంగా జగన్ ఉంటేనే మేలు జరుగుతుందనే భావనకు ప్రజలందరికీ వచ్చేసిందన్నారు. భవిష్యత్ వైఎస్సార్‌సీపీకే ఉంటుందని ప్రతి కార్యకర్త కష్టపడి జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. అలాగే 74 ఉడేగోళం సమీపాన మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గౌని ఉపేంద్రారెడ్డి, పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో పార్టీ మండల కన్వీనర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ వైస్ చైర్మెన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ పాల్గొన్నారు.

ఉరవకొండ: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, రూరల్, మండల కన్వీనర్లు ఈడిగ ప్రసాద్, ఎర్రిస్వామి రెడ్డి, మూలగిరిపల్లి ఓబన్న, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు ఏసీ ఎర్రిస్వామి, సింగాడి తిప్పయ్య, పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు బసవరాజు, సర్పంచులు మేకల సిద్దార్థ, జగదీష్, ఓబుళేసు, జోగి వెంకటేష్, లత్తవరం గోవిందు, చిదంబరి, కొలేగుండ్ల శేఖర్, ఎంపీటీసీ ఈశ్వర్, వేమన్న, మహానంది, గురికాల ఓబుళేసు, ఆమిద్యాల అనిల్‌కుమార్, మైనార్టీ నాయకులు జిలాన్, మైనుద్దీన్, అయ్యర్‌దాదు, దిలీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: వైఎస్సార్‌సీపీ బలోపేతం కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి కోరారు. బుధవారం ఆ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బోయ తిప్పేస్వామి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయ సాధనలో భాగంగా ప్రజలకు సంక్షేమ పాలన అందించడం కోసమే జగనన్న పార్టీని స్థాపించారన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ అమలు చేయలేని విధంగా సచివాలయాలను తీసుకొచ్చి ప్రజలకు ఇంటి ముంగిటే పాలన అందించారన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన చరిత్ర టీడీపీ అధినేత చంద్రబాబుకే దక్కిందన్నారు. పార్టీ పట్టణ కన్వీనర్ సుధీర్, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, మున్సిపల్ కోఅప్షన్ మెంబర్ అప్జల్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు షేక్షా, వికలాంగుల విభాగం అధ్యక్షుడు పాతలింగ, యూత్ విభాగం అధ్యక్షుడు చరణ్, జేసీఎస్ మండల కన్వీనర్ ఆంజనేయులు, నాయకులు మల్లాపురం మల్లి, అనిల్, బిక్కి హరి, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: వైఎస్సార్ ఆశయ సాధనే ధ్యేయంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీని స్థాపించారని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజక వర్గ కార్మిక సంఘం అధ్యక్షుడు తలారి సంజీవయ్య, ఎంపీటీసీ బుసప్ప, మాజీ ఎంపీటీసీ పోలేపల్లి లోకేష్, నాయకులు తిప్పారెడ్డి, మహలింగ, శరణప్ప, దేవేంద్ర, మాజీ డీలర్ సిద్దేష్, వెంకటేశులు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: కుందుర్పితో పాటు ఎనుములదొడ్డి గ్రామంలో బుధవారం వైఎస్సార్ సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ హనుమంతరాయుడు, మాజీ సర్పంచు సుదర్శన్‌రెడ్డి, సర్పంచు రామ్మూర్తి, ఎస్సీ సెల్ డివిజన్ స్థాయి తిప్పేస్వామి, వార్డు సభ్యుడు మంజునాథ్, మండల మాజీ కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, బొమ్మలింగ, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: మండల కేంద్రంలో బుధవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి మండల కన్వీనర్ ఎమ్మెస్ రాయుడు, ఎంపీపీ సోమనాథ రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో తాలూకా బూత్ కన్వీనర్ తిప్పేస్వామి, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, నాయకులు విజయకుమార్, నాయకులు హరినాథ రెడ్డి, మహాబలి, వీరభద్రప్ప, వీరాంజినేయులు, రామాజినేయులు, రాజశేఖర్ రెడ్డి, మెద్దె సుధాకర్, టైలర్ వన్నూరుస్వామి, లింగప్ప, బాలు, ఆనంద్, గోపి, నాగేంద్ర, రఫీ, జీవన్, గోపాల్‌రెడ్డి, హసీం, మారుతి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. బుధవారం వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలోని ఉద్దేహాళ్, గోవిందవాడ గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుల్పరించారు. కార్యక్రమంలో నాయకులు ఈశ్వరరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, మోహన్ బాబు, మోహన్‌రెడ్డి, రంగారెడ్డి, వన్నూరుస్వామి, సతీష్‌రెడ్డి, చరణ్, మధు, రవి, చందు, హేమంత్ రెడ్డి, ముత్తన్న, గోవిందవాడ యూత్ సభ్యులు కలందర్, సాయికుమార్, మహమ్మద్, రవి, గంటి వన్నూరుస్వామి, సుంకురెడ్డి, రమేష్, నాగరాజు, గణేష్, శాంతికుమార్, కిరష్, సురేంద్ర, నరసింహ, నవీన్, లోకేష్, సుధాకర్, చిన్న చాపల మహేస్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్టలో..

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. గుమ్మఘట్ట, పూలకుంట, ఆర్.కొత్తపల్లి గ్రామాల్లో మహానేత వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లను పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు.

కణేకల్లులో...

కణేకల్లు: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఆ పార్టీ నాయకులు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. కణేకల్లులోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, రాయదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షులు ఉషారాణి, మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మనందరెడ్డి, వైస్ కన్వీనర్ వేమన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కణేకల్లు వైస్ సర్పంచు పి.నబీషా, కళేకుర్తి సర్పంచు భాస్కర్‌రెడ్డి, మండల యూత్ వింగ్ అధ్యక్షుడు కురుబ తేజ, నియోజకవర్గ వాణిజ్యవిభాగం అధ్యక్షుడు ఆర్కేబద్రీ, మండల చేనేత విభాగం అధ్యక్షుడు సుధాకర్, మండల కార్యవర్గ సభ్యులు కుమ్మరి చంద్ర, నాయకులు కళేకుర్తి జయరామిరెడ్డి, టీఎస్ఎస్ రౌఫ్, హళ్లి నాగరాజు, ఆలూరు చిక్కణ్ణ, ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, హనుమంతరావు, కురుబ లోకేష్‌గౌడ్, రచ్చుమర్రి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.


రాయదుర్గం: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


కణేకల్లులో సంబరాలు జరుపుకుంటున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


ఉరవకొండలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నేతలు


కళ్యాణదుర్గంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు, కార్యకర్తలు


బ్రహ్మసముద్రంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


కుందుర్పిలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం


శెట్టూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు


ఉద్దేహాళ్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుల్పరిస్తున్న నాయకులు

క్లుప్తంగా

రథం తయారీకి విరాళాలు

కూడేరు: స్వయంభు జోడు లింగాల సంగమేశ్వర స్వామి రథం తయారీకి దాతల నుంచి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం కూడేరుకు చెందిన పాటిల్ విజయ భాస్కర్ రెడ్డి, పాటిల్ గిరిష్ రెడ్డి వారి తల్లిదండ్రులు ముసలిరెడ్డి, లక్ష్మీనరసమ్మ జ్ఞాపకార్థం రూ.55,516 ఆలయ అర్చకుడు మహేష్‌కు అందజేశారు. అలాగే పలువురు దాతలు రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సేవా కమిటీ సభ్యులు వెంకటరాముడు, శివరావు, సంగప్ప, రమేష్ ,ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్‌తో నేరాల నియంత్రణ


డ్రోన్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ రవిబాబు

కళ్యాణదుర్గం రూరల్: డ్రోన్‌తో నేరాలను నియంత్రించవచ్చని డీఎస్పీ రవిబాబు సిబ్బందికి సూచించారు. బుధవారం పట్టణంలోని మోడల్ స్కూల్‌లో పట్టణ సీఐ యువరాజ్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం డివిజన్‌లోని పోలీస్ సిబ్బందికి డ్రోన్‌తో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పర్యవేక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ డ్రోన్ ద్వారా జాతర, రద్దీ ఉన్న ప్రదేశాల్లో అసాంఘిక కార్యాకలాపాలు జరగకుండా అరికట్టవచ్చన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక డ్రోన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జగద్గురు రేణుకాచార్యుల జయంతి


రేణుకాచార్యుల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉరవకొండ: స్థానిక వీరశైవ కల్యాణ మండపంలో బుధవారం ఆది జగద్గురు రేణుకాచార్యుల జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉరవకొండ గవిమఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి మాట్లాడారు. సనాతన హిందు ధర్మంలో స్పష్టమైన మార్పులు తీసుకొచ్చి, వీరశైవ ధర్మ సంస్థాపన చేసిన మొదటి వ్యక్తి రేణుకాచార్యుల స్వామి అని తెలిపారు. ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందన్నారు. కార్యక్రమంలో వీరశైవ సంఘం నాయకులు పాటిల్ నిరంజన్ గౌడ్, వీరేష్ స్వామి, యోగిస్వామి, కిరణ్ స్వామి, పాటిల్ నాగన్న గౌడ్, దేశాయ్ గంగాధర్, చంద్రిక మల్లికార్జున, బొజ్జప్ప, సందీప్, భువనేశ్వర్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ


మల్లికార్జున కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

బ్రహ్మసముద్రం : పోలేపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త జిన్నా మల్లికార్జున(50) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ నాయకులు బుధవారం గ్రామానికి చేరుకుని జిన్నా మల్లికార్జున మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచ్ శెట్టిగారి మంజునాథ, ఉప సర్పంచ్ చిన్న నీలప్ప, సీనియర్ నాయకులు నాగేంద్రప్ప, మహాత్మరెడ్డి, సుమిత్రపాల్, లింగన్న, తిప్పేస్వామి, వసంత, దేవిపుత్ర, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

‘ఎన్‌ఎంఎంఎస్’కు విద్యార్థుల ఎంపిక

కంబదూరు: నూతిమడుగు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు హర్షియా బేగం, కార్తీక్ ఎన్‌ఎంఎంఎస్(నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్)కు ఎంపికైనట్లు హెచ్‌ఎం రాజశేఖర్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఎన్‌ఎంఎంఎస్ కు ఎంపికైన విద్యార్థులు ఐదేళ్లపాటు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఉపకార వేతనం అందుకుంటారని హెచ్‌ఎం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు.

వాహనాల తనిఖీ

బెళుగుప్ప: రిజిష్టర్ నంబర్లు లేని వాహనాలను నడిపితే సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శివ, ట్రైనీ డీఎస్పీ అష్రఫ్ అలీ హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని గంగవరం క్రాస్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. నంబర్ ప్లేట్, సరైన ధ్రువీకరణ పత్రాలు లేని నాలుగు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు రిజిష్టర్ కలిగి అనుమతులతో కూడిన పత్రాలతో వాహనాలు నడపాలని సూచించారు.

‘యువత పోరు’కు తరలిన నేతలు

రాయదుర్గం: విద్యార్థులు, నిరుద్యోగులతో కలసి అనంతపురంలో బుధవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో తలపెట్టిన ‘యువత పోరు’ కార్యక్రమానికి రాయదుర్గం సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో వేలాదిగా తరలివెళ్లారు. ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేసుకుని విద్యార్థులు, నిరుద్యోగులను వెంట తీసుకెళ్లారు. నియోజకవర్గంలోని డీ హీరేహాళ్, రాయదుర్గం, గుమ్మఘట్ట, బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల కన్వీనర్ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు తరలివెళ్లారు.

ఉరవకొండ: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 9 నెలలు అవుతున్నా విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసగించిందని పార్టీ పట్టణ, రూరల్, మండల సమన్వయకర్తలు ఈడిగ ప్రసాద్, ఎర్రిస్వామి రెడ్డి, మూలగిరిపల్లి ఓబన్న ధ్వజమెత్తారు. బుధవారం అనంతపురంలో జరిగిన యువత పోరుకు పెద్ద సంఖ్యలో వాహనాల్లో బయలు దేరి వెళ్లారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు ఏసీ ఎర్రిస్వామి, సింగాడి తిప్పయ్య, లత్తవరం గోవిందు, జగదీష్, జోగి వెంకటేష్, ఎస్సీ సెల్ నాయకులు బసవరాజు, పార్టీ నాయకులు జిలాన్, సిద్దార్థ్, ఓబుళేసు, ఈశ్వర్, వేమన్న, శేఖర్, మైనుద్దీన్, అయ్యర్‌దాదు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఉరవకొండ నుంచి తరలివెళుతున్న పార్టీ నాయకులు

బొమ్మనహాళ్: మండల వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, యువత భారీగా అనంతపురంకు బుధవారం తరలివెళ్లారు. అనంతపురంలో జరిగిన యువత పోరు ర్యాలీలో అనంతపురం పార్టీ అధ్యక్షులు అనంతవెంకటరామిరెడ్డి, సయన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డితో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామాంజినేయులు, యువజన వింగ్ అధ్యక్షుడు బడిగే వన్నూరుస్వామి, సర్పంచ్ పరమేశ్వర, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: జిల్లా కేంద్రమైన అనంతపురంలో బుధవారం నిర్వహించిన యువత పోరు కార్యక్రమానికి మండలం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు.

సంక్షిప్తసమాచారం

సమస్యలు పరిష్కరించాలి

రాయదుర్గంటౌన్: మున్సిపల్ కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోతే మరో పోరాటానికి సిద్ధంగా ఉన్నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. ఈ మేరకు పారిశుద్ధ, ఇంజనీరింగ్ కార్మికులతో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని బుధవారం మున్సిపల్ డీఈ రవిప్రకాష్‌నాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ నెల 16లోపు సమస్యలు పరిష్కరించకపోతే కార్మికులందరూ విధులను బహిష్కరించనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పేస్వామి, మల్లేష్, కోశాధికారి రాము, ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు తిప్పేరుద్ర పాల్గొన్నారు.

పరీక్షల ఒత్తిడిని అధిగమించాలి

శెట్టూరు: పదో తరగతి విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని అధిగమించాలని మానసిక వైద్య నిపుణులు గరుగు బాలాజీ పేర్కొన్నారు. బుధవారం లక్ష్మంపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ సమయం తక్కువగా ఉన్నందున విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ వాణిదేవి, వైఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకర్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యర్థులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు స్థల పరిశీలన

బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లులో సీఎం చంద్రబాబు గురుకుల పాఠశాల, కుటీర పరిశ్రమలు ఏర్పాటుకు హామీ ఇవ్వడంతో బుధవారం కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, తహసీల్దార్ మునివేలు స్థల పరిశీలన చేశారు. గ్రామ శివారులోని 348 సర్వే నంబర్‌లో 52 ఎకరాల భూమిని పరిశీలించారు. గురుకుల పాఠశాల నిర్మాణానికి 4 ఎకరాలు, కుటీర పరిశ్రమలు నిర్మాణానికి 52 ఎకరాలు పరిశీలించినట్లు ఆర్డీఓ తెలిపారు. కార్యక్రమంలో సర్వేయర్ రవితేజ, వీఆర్వో నరసింహులు పాల్గొన్నారు.

జింకపిల్ల అప్పగింత

వజ్రకరూరు: రాగులపాడు సమీపంలో ఉరవకొండ-గుంతకల్లు ప్రధాన రహదారిలో మంగళవారం రాత్రి జింక రోడ్డు దాటుతుండగా ప్రమాదానికి గురైంది. ద్విచక్ర వాహనంలో వెళ్తున్న పలువురు గమనించి జింకను వజ్రకరూరు పోలీసులకు అప్పగించారు. వజ్రకరూరు పోలీసులు జింకకు ప్రథమ చికిత్స చేయించారు. బుధవారం జింకను ఫారెస్ట్ సిబ్బందికి అప్పగించారు.


ఫారెస్ట్ సిబ్బందికి జింకపిల్లను అప్పగిస్తున్న పోలీసులు

ఆదాయ వనరులు పెంచుకోండి

కణేకల్లు: చెత్త నుంచి సంపద సృష్టించి గ్రామ పంచాయతీ ఆదాయ వనరులు పెంచుకోవాలని ఎంపీడీఓ పీడీ శ్రీనివాసులు, రీసోర్స్ పర్సన్స్ సౌజన్య, బాలగంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. కణేకల్లు శివారులోని సంపద తయారీ కేంద్రంలో చెత్త నుంచి సంపద తయారీపై 12 మండలాల్లోని గ్రామ పంచాయితీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఒక్కో మండలం నుంచి పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపికైన ఐదు గ్రామ పంచాయతీలకు చెందిన కార్యదర్శులు శిక్షణ తరగతులకు హాజరయ్యారు.

ఘనంగా సరస్వతి పూజ

వజ్రకరూరు: త్వరలో జరగనున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని హెచ్‌ఎం సూర్యనారాయణ సూచించారు. బుధవారం రాగులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజ నిర్వహించారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోకుండా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. పరీక్షలకు గంటముందే పాఠశాలకు చేరుకోవాలన్నారు.

‘సూర్యఘర్’ను సద్వినియోగం చేసుకోండి

బొమ్మనహాళ్: సూర్యఘర్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ ఈఈ రాజశేఖర్ తెలిపారు. బుధవారం మండలంలోని నేమకల్లులో సూర్యఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణానికి హాని చేయని సౌరశక్తి వాడకాన్ని ప్రజలు అలవాటు చేసుకోవాలని కళ్యాణదుర్గం డీఈఈ శ్రీనివాసనాయుడు అన్నారు.

ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా బాలకిషన్



కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా కంబదూరు తహసీల్దార్ బాలకిషన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు బాధ్యతలు స్వీకరించినట్లు బాల కిషన్ తెలిపారు.

గుణాత్మక విద్యను అందించాలి

వజ్రకరూరు: విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని ఎంఈఓ ఎర్రిస్వామి, ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ సూచించారు. బుధవారం మండల పరిధిలోని రాగులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు. విద్యార్థులకు చక్కగా అర్థమయ్యే రీతిలో భోదించాలని పేర్కొన్నారు.

భంభం సాహెబ్ ఉరుసు ప్రారంభం


అలంకరణలో భంభం సాహెబ్ జీవసమాధి

రాయదుర్గంటౌన్: పట్టణంలోని భంభం సాహెబ్ దర్గాలో స్వామి వారి 56వ ఉరుసు వేడుకలు బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం జరిగిన స్వామి వారి సందల్ ముబరాక్ (గంధం) ఉత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఉరుసు ఉత్సవానికి విచ్చేసే భక్తులకు అన్నదానం కోసం కర్ణాటకలోని కుష్టిగికి చెందిన దాత నారాయణస్వామి కుటుంబ సభ్యులు రూ.3 లక్షల విలువైన వంట సరుకులు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి


పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

కళ్యాణదుర్గం రూరల్: ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్, ఉపాధ్యక్షుడు వంశీ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యారంగం సమస్యలపై ఈనెల 15న విజయవాడలో తలపెట్టిన దీక్షల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. అధికారంలోకి వచ్చి 9 నెలలైనా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయలేదన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ కోసం తెచ్చిన 107,108 జీఓలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

నాటుసారాతో అనర్థాలు

బెళుగుప్ప: బెళుగుప్ప, బెళుగుప్ప తండా గ్రామాల్లో బుధవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ అధికారులు నాటుసారా నిర్మూలనపై కళాజాతలతో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. సర్పంచ్ సాలిబాయి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరాం మాట్లాడుతూ.. నాటుసారా అనర్థాలను వివరించారు. నాటుసారా క్రయ విక్రయాలకు పాల్పడటం నేరమన్నారు. నాటుసారాను మానుకోవాలని కళాజాత బృందం టీం లీడర్ తరిమెళ రాజు బృందం పాటలతో అవగాహన కల్పించింది. కార్యక్రమంలో ఏఈఎస్ రేవతి సుబ్రహ్మణ్యం, ట్రైనీ డీఎస్పీ అష్రఫ్ అలీ, సీఐలు కృష్ణమూర్తి, జయనాథరెడ్డి, ఎస్ఐ శివ, కళ్యాణదుర్గం ఎక్సైజ్ శాఖ ఎస్ఐ ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్స్ పీరునాయక్, రామాంజనేయులు, చలం తదదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరాం

నాటుసారా జోలికి వెళ్లొద్దు

కణేకల్లు: నాటుసారా జోలికెళ్లి ఆరోగ్యాలను పాడు చేసుకోవద్దని కణేకల్లు ఎక్సైజ్ సీఐ ఉమాబాయి పేర్కొన్నారు. మండలంలోని హనకనహాళ్‌లో ‘నవోదయం 2.0’ నాటుసారా తాగితే కలిగే అనారోగ్య సమస్యలపై బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఎక్సైజ్ ఎస్ఐ ఎస్ఐ షేక్షావలి, హెడ్‌కానిస్టేబుల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిత


పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన అధికారులు

బెళుగుప్ప: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం వెంకటప్రసాద్ అధ్యక్షతన బుధవారం పాఠశాల వార్షికోత్సవం, సరస్వతి పూజ నిర్వహించారు. తహసీల్దార్ షర్మిళ, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఎంఈఓ మల్లారెడ్డి, ట్రైనీ డీఎస్పీ అష్రఫ్ అలీ, ఎంపీపీ పెద్దన్న, ఎస్ఐ శివ మాట్లాడుతూ.. చదువుతోనే ఉజ్వల భవిత ఉంటుందని తెలిపారు. పదో తరగతిలో 570కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులను బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు విమానంలో తీసుకెళ్తానని ఎంఈఓ తెలిపారు. ప్రతి విద్యార్థికి రూ.5,000 ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని ఎంపీపీ, ఎస్ఐలు ప్రకటించారు. రూ.30,000 విలువ చేసే విద్యా సామగ్రి, జ్ఞాపికలను ఎంఈఓ మల్లారెడ్డి ఉచితంగా అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సురేఖ, ఆర్ఐ రమాదేవి, పాఠశాల కమిటీ చైర్మన్ రుద్రయ్య, పీడీ రాజశేఖర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
రాయదుర్గం డివిజన్
9912220732, 9010470185